News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :210 | ఖమ్మం | బుధవారం సెప్టెంబర్ 10, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




# గ్రూప్ 1 పేపర్లు మళ్లీ దిద్దండి

- మెయిన్స్ జవాబు పత్రాలను పునర్ మూల్యాంకనం చేయండి
- ఆ ఫలితాల ఆధారంగానే తుది నియామకాలు చేపట్టాలి
- లేదంటే... మెయిన్స్ రద్దు చేసి, తాజాగా నిర్వహించండి
- ఈ ప్రక్రియ 8 నెలల్లో పూర్తి చేయాలి
- టీజీపీఎస్సీని ఆదేశిస్తూ... హైకోర్టు సంచలన తీర్పు

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించి మార్చి 10న విడుదల చేసిన ఫలితాలను, మార్చి 30న ప్రకటించిన జనరల్ ర్యాంకులను రద్దు చేస్తూ హైకోర్టు మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ మేరకు ఇచ్చిన ఆదేశాల్లో... టీజీపీఎస్సీకి రెండు ఆప్షన్లను ఇచ్చింది. "మెయిన్స్ జవాబు పత్రాలను పునర్ మూల్యాంకనం చేయాలి. సంజయ్‌సింగ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన మార్గదర్శకాల ప్రకారం మాన్యువల్(సాధారణ పద్ధతి)గా మూల్యాంకనం చేసి, ఆ ఫలితాల ఆధారంగా 563 పోస్టులను భర్తీ చేయాలి. లేదంటే... 2024 అక్టోబరు 21 నుంచి 27 మధ్య జరిగిన మెయిన్స్‌ను రద్దు చేసి, పరీక్షలను తిరిగి నిర్వహించాలి. ఈ ప్రక్రియను ఎనిమిది నెలల్లో పూర్తి చేయాలి" అని హైకోర్టు స్పష్టంచేసింది. గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో అవకతవకలు

## ఎక్సైజ్ కానిస్టేబుల్ బెదిరింపులు

### డబ్బులు ఇవ్వకపోతే.. డ్రగ్స్ కేసు బుక్ చేస్తా

సినీ ప్రముఖులు, వ్యాపారులకు ఎక్సైజ్ కానిస్టేబుల్ దమ్కీ
నిందితుడు అరెస్ట్



డ్రగ్స్‌కేసు బుక్‌చేస్తానంటూ.. సినీ ప్రముఖులు, వ్యాపారులను బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్న ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ అరెస్టయ్యాడు. ఈ ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సైబరాబాద్?పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో పని చేస్తున్నాడు. ఈజీగా డబ్బులు

వివరాలు 2లో..

## ఉప రాష్ట్రపతిగా సీపీ రాధా కృష్ణన్...

- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం
- సీపీ రాధాకృష్ణన్‌కు పోలైన 452 ఓట్లు
- జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పోలైన 300 ఓట్లు
- 15 ఓట్లు చెల్లనివిగా ప్రకటించిన రిటర్నింగ్ అధికారి




న్యూ ఢిల్లీ, సెప్టెంబర్నాధించారు. మొత్తం 767 ఓట్లు పోలయ్యాయి. బిజు జనతాదళ్, బీఆర్ఎస్, అకాలీదళ్‌లు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. రాధా కృష్ణన్ కు 452 ఓట్లు 09: ఎన్డీయే బలపరిచిన మహారాష్ట్ర గవర్నర్, బీజేపీ సీనియర్ నేత సీపీ రాధా కృష్ణన్ ఉప రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పై 152 ఓట్ల తేడాతో ఆయన విజయం రాగా, సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. ఉదయం నుండి

వివరాలు 2లో..

## ఏపీలో ప్రగతి తెలంగాణలో లేదు

- సీఎం చంద్రబాబు చక్కగా అభివృద్ధి చేస్తున్నారు
- భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి



ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను చక్కగా అభివృద్ధి చేస్తున్నారని, ఇదే సమయంలో ప్రధాని నరేంద్రమోదీ భారీగా నిధులు ఇస్తూ సహకరిస్తున్నారని తెలంగాణలోని మల్కాజిగిరి నియోజకవర్గ భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి మూలమూర్తిని ఆయన దర్శించుకున్నారు.

వివరాలు 2లో..

## ఆపరేషన్ సింధూర్ లో 400 మంది సైంటిస్టుల కృషి ఇస్రో చీఫ్



ఏప్రిల్ 22 న పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్ పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో ఇస్రోకు చెందిన 400 మంది శాస్త్రవేత్తలు 24 గంటలూ పనిచేశారని ఇస్రో చీఫ్ వి నారాయణన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అహర్నిశలు శ్రమించి దేశ

వివరాలు 2లో..




## నేపాల్ ప్రధాని నివాసానికి నిప్పు

- నేతల అవినీతిపై భగ్గుమన్న యువతరం
- పార్లమెంటు, సుప్రీం కోర్టు సహా నేతల ఇళ్లకు నిప్పు
- ప్రధాని ఓలి, మంత్రుల రాజీనామా
- మాజీ ప్రధాని, ఆయన భార్యపై దాడి
- మరో మాజీ ప్రధాని భార్య మృతి
- మంత్రిపై దాడిచేసిన ఆందోళనకారులు
- కాఠ్‌మాండూలో నిరవధిక కర్ఫ్యూ
- విమానాశ్రయం మూసివేత
- సరిహద్దులను అప్రమత్తం చేసిన భారత్

కాఠ్‌మాండూ: నేపాల్ అల్లకల్లోలమైంది. సామాజిక మాధ్యమాలపై నిషేధంతో ప్రారంభమైన జెన్-జెడ్ ఉద్యమం.. కొత్త మలుపు తిరిగి నేతల అవినీతిపైకి మళ్లింది. రాజధాని కాఠ్‌మాండూ అగ్నిగుండమైంది. ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండు చేస్తూ యువత భారీగా హింసకు పాల్పడ్డారు. పార్లమెంటు,

వివరాలు 2లో..

### నేపాల్ ప్రధానిగా బాలెన్ షా..! ఎవరీయన?

జనరల్ జెడ్ విద్యార్థుల ఆందోళన నేపాల్ అట్టుడుకిపోతోంది. ప్రధాని కేపీ కపిల్ శర్మ రాజీనామా చేశారు. రాజధాని ఖట్మండుతో సహా దేశ వ్యాప్తంగా ఆందోళనకారులు దాడులకు పాల్పడ్డారు. దేశ ఆర్థిక మంత్రిని నడివీధుల్లో బట్టలూడదీసి కొట్టారు. రెండు రోజులుగా సాగుతున్న ఆందోళనల్లో 20 మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు.ఇది ప్రస్తుతం హిమాలయన్ దేశం నేపాల్ లో పరిస్థితి.. ప్రధానిగా కేపీ శర్మ రాజీనామా చేశాక ఆ స్థానంలో ఎవరు రానున్నారు.. అంటే బాలెన్ షా పేరు సోషల్ మీడియాలో బాగా ప్రచారం అవుతోంది.


## రాబోయే కాలంలో 70 శాతం కాన్సర్ కేసులు పెరగొచ్చు



: రాబోయే కాలంలో 70 శాతం కాన్సర్ కేసులు పెరగొచ్చని.. అందుకే ముందస్తు స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు మంత్రి దామోదర రాజనర్సింహ. మంగళవారం (సెప్టెంబర్ 9) సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో మంత్రి దామోదర రాజనర్సింహ పర్యటించారు. ఈ సందర్భంగా తెలంగాణలోని 34 జిల్లాల డే కేర్ క్యాన్సర్ సెంటర్లను వర్చువల్?గా ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ.. 34 జిల్లాల్లో కాన్సర్ డే కేర్ సెంటర్స్ ఏర్పాటు

వివరాలు 2లో..

## తిప్పిరి తిరుపతికి మావోయిస్టు పార్టీ పగ్గాలు



- మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి
- ఇటీవల మరణించిన బసవరాజు స్థానంలో నియామకం
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన దేవ్‌జీ
- తల మీద రూ. కోటి రివార్డు ప్రకటించిన పోలీసులు
- 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతికి కారణమైన దంతెవాడ దాడిలో కీలకపాత్ర
- తెలుగు రాష్ట్రాల్లో భద్రతా బలగాలు అప్రమత్తం

వివరాలు 2లో..

## 13న బంగాళాఖాతంలో అల్పపీడనం..

### ఏపీ, తెలంగాణలో ఐదు రోజులపాటు కుండపోత వర్షాలు

- నేటి నుంచి 15 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు
- వర్షాలతో పాటు బలమైన ఈదురుగాలుల హెచ్చరిక
- తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇప్పటికే మోస్తరు వర్షాలు
- వరంగల్‌లో అత్యధికంగా 5.92 సెం.మీ. వర్షపాతం నమోదు

వివరాలు 2లో..



## గ్రీన్‌ఫీల్డ్ రహదారి మంజూరు చేయండి

- ఆర్‌ఆర్‌ఆర్ (నార్త్) పనుల ప్రారంభానికి అనుమతులివ్వండి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతి



తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్ వరకు 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి వెంటనే అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

## ఫార్ములా ఈ-రేస్‌లో క్విడ్ ప్రోకో

- హెచ్‌ఎండీఏకు రూ.75 కోట్ల నష్టం.. ఎఫ్‌ఈవోకు రూ.46 కోట్ల లాభం
- ఏస్ నెక్స్‌జెన్‌పై భారాన్ని తప్పించినందుకు భారాసకు రూ.44 కోట్లు ఇచ్చినట్లు ఆరోపణ
- కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి అనిశా లేఖ



ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో క్విడ్ ప్రోకో (నీకింత.. నాకింత) కోణం ఉన్నట్లు అవినీతి నిరోధకశాఖ(అనిశా) నిర్ధారణకొచ్చింది. తొమ్మిది నెలల దర్యాప్తు క్రమంలో ఈ విషయాన్ని గుర్తించింది. హైదరాబాద్‌లో ఈ-రేస్ నిర్వహణ క్రమంలో హెచ్‌ఎండీఏకు రూ. 75.88 కోట్ల నష్టం వాటిల్లగా.. ఫార్ములా ఈ-ఆపరేషన్స్

వివరాలు 2లో..

## బూసి లక్ష్మమ్మ కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం అందజేసిన కె హెచ్ ఆర్ ఫౌండేషన్ బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలం లింగరాజు పల్లి గ్రామంలో ఇటీవల భూషి లక్ష్మమ్మ గారు అకాల మరణం చెందడం జరిగింది కావున వారి కుటుంబాన్ని
బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డి గారి ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి,
కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత, బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు (కొప్పుల హరిదీప్ రెడ్డి) సహకారంతో వారి కుటుంబానికి.
(5000/-) రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డి, ఉపాధ్యక్షులు మెట్టు జితేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కావటి స్వామి యాదవ్, ఎర్ర లింగారెడ్డి, యాదవ్ సంఘం అధ్యక్షులు దుర్గం యాదమల్లు, ఎడ్ల యాదిరెడ్డి, ఎడ్ల మల్లెపువ్వు రెడ్డి, ఇంజమూరి బిక్షపతి, మల్లెపల్లి శంకర్, ఎడ్ల కాడి కాశి,దుర్గం ఐలుమల్లు, ఎడ్ల కృష్ణారెడ్డి, బోయిని ఉపేందర్, భూషి మహేష్, భూషి శివ కార్యకర్తలు ,తదితరులు, పాల్గొనడం జరిగింది.

## పోలంపల్లిలో శ్రీ విఘ్నేశ్వరుని శోభాయాత్ర అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో

● గ్రామంలో రికార్డ్ స్థాయిలో 55 వేలకు లడ్డు వేలం







**సెప్టెంబర్ 09 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో శ్రీ వినాయకుని నిమజ్జనం అంగరంగా వైభవంగా శోభాయాత్ర పోలంపల్లి అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో 13 రోజులు పూజలు అందుకున్న శ్రీ విఘ్నేశ్వరుని శోభాయాత్రలో భాగంగా గత సంవత్సరం లడ్డు వేలంలో పాల్గొని 51000 వేల రూపాయలకు సత్య గౌడ్ దక్కించుకున్నారు, పోలంపల్లిలో రికార్డు స్థాయిలో లడ్డువేలం పాట జరిగింది, మరియు ఈ సంవత్సరం కూడా ర్యాపాకుల సత్య గౌడ్, ఈ లడ్డును మరో సారి 55000, వేల రూపాయలకు కైవసం చేసుకునారు, గత సంవత్సరం తనకు అంత మంచి జరగడంతో ఈ సారి కూడా వారు వేలం పాటలో పాల్గొని వారు కైవసం చేసుకున్నారు, సత్య గౌడ్ మాట్లాడుతూ, ప్రజలు ఏ పని మొదలు పెట్టేముందు, శ్రీ గణేష్ మహారాజ్ కు పూజ నిర్వహించిన తరువాత మనం ముందుకు నడుస్తాం కావున గత సంవత్సరం అంతా నా కుటుంబని దేవుడు, కాపాడుతూ వచ్చాడని తెలిపారు ఈ సంవత్సరం కూడా, చేగుంట మండల ప్రజలు పోలంపల్లి గ్రామ ప్రజలు, సిరి సంపదలతో ఆయు ఆరోగ్యాలతో, పాడి పంటలతో, సంతోషంగా ఉండాలని వారు కోరుకున్నారు, కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు, బాల్ నర్సింలు, మహేష్, సాయి కుమార్, బాలకృష్ణ, రమేష్, నవీన్, ప్రవీణ్ నరేందర్, చరణ్, భువన్ చరణ్, లక్కీ, నాని, వివిధ యూత్ సభ్యులు శివకుమార్, కుమార్,స్వామి, జి స్వామి, గ్రామ పెద్దలు కిష్టయ్య, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రోళ్ళపాడు ప్రాథమిక పాఠశాలపై ఆకస్మిక తనిఖీ.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ) సెప్టెంబర్ 09,** టేకులపల్లి మండలం రోళ్ళపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్బంగా కలెక్టర్ పాఠశాల భవనం, ఆవరణ, తరగతి గదులు, పరిశుభ్రతా స్థితిని పరిశీలించారు. విద్యార్థులతో సూటిగా మాట్లాడి వారికి అందుతున్న విద్యా సౌకర్యాలు, పాఠశాలలో అందిస్తున్న మిడ్-డే మీల్ నాణ్యత, వసతుల గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల పఠన, రచన నైపుణ్యాలను అంచనా వేసే క్రమంలో ఒకటవ తరగతి మరియు రెండవ తరగతి విద్యార్థులను బోర్డుపై వారి పేర్లు రాయమని సూచించి పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి ఆరోగ్యం, చదువు, అభివృద్ధి అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తగిన వసతులు, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి లోపం చోటు చేసుకోరాదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ నిర్ణీత మెనూ అమలు అవుతున్నదో లేదో తెలుసుకున్నారు.
ఉపాధ్యాయుల హాజరు, బోధనా విధానాలను పరిశీలించిన కలెక్టర్ , అధికారులు తరచుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని, నిర్లక్ష్యం లేదా లోపం తలెత్తితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.
ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు చిట్టిబాబు, పంచాయతీ సెక్రటరీ రాజు మరియు గ్రామస్తులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీ సేవలు చిరస్మరణీయం.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 09,**ప్రజా కవి కాళోజి సేవలు చిరస్మరణీయం అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అన్నారు. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ తో కలసి కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ, కాళోజీ నారాయణ రావు తెలంగాణ సాహిత్యం, సంస్కృతి, భాషలకు చిరస్థాయి గుర్తింపును తెచ్చిపెట్టారని తెలిపారు. ఆయన కేవలం కవి మాత్రమే కాకుండా సామాజిక ఉద్యమకారుడు, ప్రజా చైతన్యవేత్తగా తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని వివరించారు. తెలంగాణ మాండలిక భాషలో సామాజిక సమస్యలను ప్రతిబింబిస్తూ సాధారణ ప్రజల హృదయాలను తాకిన రచనలు ఆయనవి కావడంతోనే "ప్రజాకవి" అనే బిరుదును అందుకున్నారని చెప్పారు.
కాళోజీ రచనలు ప్రజలకు ధైర్యాన్ని, సామాజిక అవగాహనను కలిగించాయని, ఆయన చూపిన మార్గం భావితరాలకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ప్రజలతో మమేకమై, వారి కష్టాలు, సమస్యలను తన కవిత్వంలో ప్రతిబింబించడం ద్వారా సమాజంలో మార్పు తీసుకొచ్చే కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో సత్కరించడం గర్వకారణమని తెలిపారు.
కాళోజీ జయంతి ని తెలంగాణ భాషా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ఆయనకు ఇవ్వబడిన అత్యున్నత గౌరవమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ జయంతి వేడుకలు తెలంగాణ భాష, సాంప్రదాయం, సంస్కృతిని కాపాడుకునే దిశగా సమాజానికి స్ఫూర్తి కలిగిస్తాయని వివరించారు. భాషా వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి కాళోజీ చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, ఓ ఎస్ డి వెంకటరమణ,ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా సాగిన ధర్మసాగర్ మండల స్థాయి కళా ఉత్సవ్.



**సి.కె న్యూస్ సెప్టెంబర్ 9 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల , టీచింగ్ రన్నింగ్ సెంటర్ భవనంలో నిర్వహించిన కళా ఉత్సవంలో ధర్మసాగర్ మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కళా ప్రదర్శన ఆద్యంతం ఉత్సాహంగా ఉల్లాసంగా సాగింది. ఈ పోటీలకు సీనియర్ తెలుగు ఉపాధ్యాయురాలు ఆర్.ఎన్ ఉమాదేవి, సంగీత ఉపాధ్యాయురాలు ఎస్. హేమారాణి న్యాయ నిర్ణీతగా వ్యవహరించారు. మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కళా ఉత్సవాన్ని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి ధర్మ ప్రకాష్ , ఉపాధ్యాయ బృందం సమన్వయం చేశారు . అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు ఎంపికైన వారిలో(1) సోలో శాస్త్రీయ నృత్యం విభాగంలో దక్ష రెడ్డి ఢిల్లీ పబ్లిక్ స్కూల్, (2) బృంద నృత్యంలో లాస్య, రేణుక, మధుప్రియ ,రిత్విక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్, కథ కథనంలో మౌనిక కస్తూర్బా గాంధీ విద్యాలయం ఉన్నారని మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ తెలియజేశారు.

# గ్రూప్-1 మెరిట్ లిస్ట్ రద్దు.

● అభ్యర్థుల భవిష్యత్తు చీకట్లో.
● బి. చంద్రకాంత్, ఎల్. ఎస్.ఎఫ్.ఐ ( లా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) రాష్ట్ర సహ-కన్వీనర్, తెలంగాణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 09,**
హైకోర్టు తీర్పు ప్రకారం గ్రూప్-1 పరీక్షలను మళ్లీ మూల్యాంకనం చేయడం లేదా మళ్లీ నిర్వహించడం ఆదేశించడంతో, ఇప్పటికే విడుదలైన మెరిట్ లిస్ట్ రద్దు కావడం చాలా దురదృష్టకరం. ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి చదువుకున్న అభ్యర్థుల భవిష్యత్తును ప్రభుత్వం కాపాడాల్సిన బాధ్యత వహించాలి.
ఈ పరిస్థితిని మళ్లీ అశోక్‌నగర్ మాఫియా హాస్టళ్లు, మెస్‌లు, స్టడీ హాళ్లు, కోచింగ్ ఇన్స్టిట్యూట్ల ద్వారా లాభం పొందేలా చేసేస్తుందనే తీవ్ర ఆందోళనలు ఉన్నాయి. ఇప్పటికే ఉద్యోగాలు సిఫార్సులు మరియు అక్రమ పద్ధతుల ద్వారా అమ్మబడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది మొత్తం నియామక ప్రక్రియపై తీవ్ర అనుమానాలు కలిగిస్తోంది.
ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని నేను బలంగా డిమాండ్ చేస్తున్నాను. చాలా మంది అభ్యర్థులు వైద్య పరీక్షలు సహా అన్ని ప్రక్రియలు పూర్తి చేసి, కేవలం నియామక ఉత్తర్వుల కోసం వేచి చూశారు. కానీ ఈ ఆకస్మిక రద్దుతో వారి ఆశలు నశించాయి, కలలు ఛిన్నాభిన్నమయ్యాయి.
ఈ అన్యాయం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదు. కనీసం ఇప్పుడు అయినా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి, పారదర్శకతను నెలకొల్పి, తెలంగాణ భవిష్యత్తు అయిన కష్టపడి చదివిన విద్యార్థులకు న్యాయం చేయాలి.

## కసిర బోయిన లింగయ్య యాదవ్ ను ఘనంగా సన్మానించిన యూత్ సభ్యులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 9 :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో ఈరోజు ఎస్సీ కాలనీలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ,తుమ్మల నరసయ్య సేవాసమితి అధ్యక్షులు,యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య యాదవ్ ను . ఘనంగా శాలువాతో సన్మానం చేసినారు.
గణనాధుని శోభయాత్రలో పాల్గొని 5000 రూపాయలు యూత్ కమిటీకి సభ్యులకు అందజేసినారు,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## స్కూలు ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేత.

● సీనియర్ నాయకులు ముద్దసాని రామచంద్రారెడ్డి,
● జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 9.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానం చేసినారు.
గ్రామ అభివృద్ధి కోసం గురించి మాట్లాడినారు,స్కూలు ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు కావాలని, రేగుబాయ్ కి వెళ్లే దారి బీటీ రోడ్డు నిర్మించాలని రైతులకు మేలు కలుగుతుందని ఎమ్మెల్యేని కోరినారు, నిధులు ఏర్పాటు చేస్తానని నాయకులకు మాట ఇచ్చినారు, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపినారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య యాస అంజిరెడ్డి నిషాకా రెడ్డి ముద్దసాని సర్వోత్తమారెడ్డి ముద్దసాని రాజశేఖర్ రెడ్డి ముద్దసాని సుదర్శన్ రెడ్డి తదితరు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊరగుట్ట నేచర్ పార్క్ ను పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 09,
ఊరగుట్ట నేచర్ పార్క్ ను పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఇల్లందు మండలం సుభాష్ నగర్ లోని ఊర గుట్ట నేచర్ పార్క్ ను సందర్శించి, అక్కడ పర్యాటకులను ఆకర్షించడానికి, నేచర్ పార్క్ అభివృద్ధి కి అవకాశాలు, భవిష్యత్తు లో చేపట్టవలసిన కార్యక్రమాలను సంభంధిత శాఖల అధికారులతో కలసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఊరగుట్ట నేచర్ పార్క్ జిల్లాలో సహజసిద్ధమైన అద్భుత సౌందర్యాన్ని కలిగిన ప్రదేశమని, దీనిని సక్రమంగా అభివృద్ధి పరచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే, రాష్ట్ర స్థాయిలో పర్యాటకులను ఆకర్షించే అవకాశముందని పేర్కొన్నారు. పార్క్ అభివృద్ధి ద్వారా పర్యాటక రంగంలో పురోగతితో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయాన్నారు.

ఊరగుట్ట నేచర్ పార్క్ లో ట్రెక్కింగ్ మార్గాలు, జిప్ లైన్, ఫ్లై ఏరియా, అడ్వెంచర్ స్పోర్ట్స్ వంటి వినోదాత్మక వసతులు ఏర్పాటు చేయడానికి తగిన ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యువత, కుటుంబాలు, విద్యార్థులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో ఆకర్షితులయ్యేలా వినోదం, భద్రత, విశ్రాంతి అంశాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్యలు తీసుకోవాలని సూచించారు.

పార్క్ లో పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, చెత్త నిర్వహణ వంటి ప్రాథమిక వసతులు తప్పనిసరిగా కల్పించబడాలని తెలిపారు. పార్క్ లో ఏర్పాటయ్యే స్టాల్స్, ఫుడ్ కార్నర్స్, హ్యాండీక్రాఫ్ట్ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు వంటి వాటిని స్వయం సహాయక సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి ఆర్థికాభివృద్ధి కలుగుతుందని, స్థానిక మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.

భవిష్యత్తులో ఊరగుట్ట నేచర్ పార్క్ ను జిల్లాలో పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడం లక్ష్యమని, దీనిద్వారా జిల్లా పర్యాటక రంగం అభివృద్ధికి కొత్త దారులు తెరవబడతాయని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ రవి, ఎఫ్ డి ఓ కరుణాకర చారి, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామ రెడ్డి, ఏం పి డి ఓ ధన్సిగ్ మరియు సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి



సెప్టెంబర్ 09 (సీ కే న్యూస్) చేగుంట/వ్యవసాయం నిమిత్తం బోరు బావి వద్దకు వెళ్లిన వ్యక్తి కరెంట్ షాక్ తో మృతి వివరల ప్రకారం, చేగుంట మండల్ చిటోజిపల్లి గ్రామానికి చెందిన తలారి గోవర్ధన్,వయసు 32 సంవత్సరములు తండ్రి భూషణం కులము ఎస్సీ మాల వృత్తి వ్యవసాయ నిమిత్తం మంగళవారం నాడు ఉదయం అ 10 గంటల సమయంలో వ్యవసాయ పొలాల వద్ద గల ట్రాన్స్ఫార్మర్ కు కరెంటు సప్లై కావడం లేదని, ట్రాన్స్ఫారం సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికి అక్కడే మరణించాడు, ఇట్టి విషయములో మృతుని భార్య తలారి స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినది

## సేవాలాల్ సేన కుటుంబ సభ్యులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ పిలుపు.

- లావుడియా వెంకటేష్ నాయక్.
- జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 09,
సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమము 2025 సెప్టెంబర్ 9 నుండి 18 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో జరుగుతుంది ఇందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కేంద్రం యందు ఉన్న బస్టాండ్ సమీపమున 12వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు సేవాలాల్ సేన ఆవిర్భావ దశాబ్ది జెండా ఆవిష్కరణ కార్యక్రమము జరుగుతుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ తో పాటు రాష్ట్ర కమిటీ ముఖ్య నాయకులు తప్పని సరిగా పాల్గొంటున్నారు కాబట్టి ఈ యొక్క కార్యక్రమంలో సేవాలాల్ సేన ఆవిర్భావ ఆశ్యకత, నేపథ్యం, నాటి నుండి నేటి వరకు పోరాడి సాధించిన విజయాలు మరియు లంబాడీల ను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని చేస్తున్న బోగస్ ప్రచారాన్ని తోపాటు వాటి వెనుక దాగి ఉన్న రాజకీయ కార్పోరేట్ శక్తుల కుట్రలు కుతంత్రాల పై స్పష్టమైన సందేశం ఇస్తూ బంజారా గిరిజన సమాజాన్ని మేలుకొల్పాలని సేవాలాల్ సేన ప్రతినిధులను సూచిస్తున్నాను దానితో పాటు సేవాలాల్ సేన కుటుంబ సభ్యులు అందరూ కూడా సమయానికి చేరుకొని కార్యక్రమానికి విజయవంతం చేయాలని బంజారా సోదరులను కోరారు.

# కమ్యూనిజానికి అంత లేదు - కమ్యూనిస్టులకు మరణం లేదు - కూనంనేని



- దేశం ప్రమాదపుటంచును ఉంది - బాగం
- సురవరం స్పూర్తితో ముందుకు సాగాలి
- ఘనంగా సురవరం సుధాకరరెడ్డి సంస్మరణ సభ

**నివాళ్లర్పించిన పలువురు**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 09,కమ్యూనిజానికి అంతం లేదు, కమ్యూనిస్టులకు మరణం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు.ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ మంగళవారం కొత్తగూడెం క్లబ్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. జిల్లా జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాష అధ్యక్షతన జరిగిన ఈ సభలో సంతాపతీర్మాణాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ సురవరం జీవితం తెరిచిన పుస్తకం అన్నారు.విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ జెండాను చేతబూని విద్యారంగ సమస్యలపై గళం ఎత్తిన సుధాకర్ రెడ్డి యువజన నాయకునిగా, వ్యవసాయ కార్మిక సంఘం నేతగా, సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఎదిగారని చెప్పారు. తొలినాళ్ల నుండి ప్రశ్నించే తత్వం ఉన్న ఆయన చట్టసభల్లో ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తి పాలకులను నిలదీసేవారని చెప్పారు.పార్లమెంట్ సభ్యునిగా రెండు పర్యాయాలు ప్రజలచే ఎన్నుకోబడ్డ ఆయన నల్గొండ జిల్లా ఫ్లోరైజ్ సమస్య పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమించారని చెప్పారు. 83 ఏళ్లపాటు జీవించిన ఆయన 64 సం.లుగా ప్రజాజీవితాన్ని గడిపారని చెప్పారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించేందుకు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు పలు ప్రాంతాలకు చెందిన అన్ని పార్టీల నాయకులు సైతం తరలివచ్చారని, రాగద్వేషాలకు తావులేకుండా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పెద్ద ఎత్తున ప్రచారాన్ని, ప్రసారాలు చేశాయని చెప్పారు. కమ్యూనిస్టులు బ్రతికున్నప్పుడే కాదని, చనిపోయిన తర్వాత కూడా ఉధ్యమస్ఫూర్తిని రగిలిస్తారని చెప్పారు. ఈ మధ్యకాలంలో చనిపోయిన కమ్యూనిస్టు నేతలైన సీతారాం ఏచూరి, మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుల మరణంలో సైతం ఇదే చోటు చేసుకుందన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల మధ్యలో ఉండే వారు కేవలం కమ్యూనిస్టులే అని, బూర్జువా పార్టీల మాదిరిగా తెప్పదాటేసే టైపు కమ్యూనిస్టు పార్టీది కాదన్నారు. అందుకే ప్రజాక్షేత్రంలో భారతకమ్యూనిస్టు పార్టీ వందేళ్లపాటు
మనగలుగుతోందని, మరో వందేళ్లయినా ఇవే సిద్ధాంతాలతో ప్రజాశ్రేయస్సు, సంక్షేమం, కార్మిక
కర్షక, వ్యవసాయ కూలీలు హక్కులు, మహిళా హక్కుల కోసం పోరాడుతూనే ఉంటుందన్నారు.

పదునైన ఉధ్యమాలను ముందుకు తీసుకెళ్లడమే సుధాకర్ రెడ్డికి ఇచ్చే నిజమైన నివాళి అని, ఆయన స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత రావు మాట్లాడుతూ దేశం ప్రమాదపు అంచులో ఉందని, దేశాన్ని పాలిస్తున్న మతతత్వ బిజేపి ప్రజలపై అప్రకటిత యుద్ధాన్ని సాగిస్తోందని చెప్పారు.

ప్రజాసమస్యలపై గళమెత్తుతున్న వారిని నిర్భందాల పాలు చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని, ఇలాంచి వారిని ఎదురించ గల్ల సత్తా ఒక్క కమ్యూనిస్టులకు మాత్రమే ఉందని, అందుకే నేడు ప్రపంచం మొత్తం కమ్యూనిస్టులను కోరుకుంటుందని చెప్పారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందని, వారి పస తగ్గిందని కొందరు అంటున్నార, ఇది సత్యదూరం అన్నారు. కమ్యూనిస్టులు బ్రతికున్న రోజుల్లో ఉద్యమాల ద్వారా ప్రశ్నిస్తారని, అమరత్వం పొందిన తర్వాత స్ఫూర్తిని నింపి నిలదీసే వందలాది
గొందుకలవుతారని అన్నారు. 18 సం.లకే ఓటు హక్కు కావాలంటూ 2లక్షల మంది విద్యార్థులను ఏకం చేసి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ముందు చూపున్న నేత సురవరం అని, యువజన నాయకునిగా, వ్యవసాయ కార్మిక సంఘం నేతగా చేసిన పోరాటం అజరామరం అన్నారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండటం ప్రజలకు ఎంతో మేలని, సురవరం ఎంపిగా
పనిచేసిన రోజుల్లో అనేక చట్టాలను తీసుకొచ్చేందు కు ప్రధానభూమిక పోషించారని, మహ్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం, అటవీ హక్కుల చట్టం తేవడం లో సురవరం చేసిన కృషి మరువలేనిదన్నారు. సురవరం మరణం అనంతరం ఆయన సతీమణి సుధాకర్ రెడ్డి పేరిట ఉన్న నాలుగున్న ఎకరాల భూమిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్ష్యంలో ప్రజలకు రాసిచ్చేశారని, ఆ స్థలంలో కాలేజీ భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుని రూ.3 కోట్ల నిధులను కూడా విడుదల చేస్తూ జీఓను తెచ్చిందన్నారు. కమ్యూనిస్టులు బ్రతికున్నా, చనిపోయినా ప్రజల మేలు కోసమే ఆలోచిస్తారని, ప్రశ్నిస్తూనే ఉంటారన్నారని చెప్పారు. సురవరం లాంటి మేధావులు లేనిలోటు తీరనిదని అన్నారు. కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉన్నంటే పేద, మధ్య తరగతి వర్గాలకు మేలని, కమ్యూనిస్టులు ఏకమైన నాడు రాజ్యస్థాపన సాధ్యమని చెప్పారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాజీ ఎంఎల్ఎ గుమ్మడి నర్సయ్య, సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, మాస్ లైన్ నాయకులు అవునూరి మధు మట్లాడుతూ కమ్యూనిస్టులు చనిపోయినప్పటికీ ధృవతరాల్లో వినీలాకాశంలో వెలుగుతూనే ఉంటారని, వారి పోరాటాలు, స్పూర్తి నిరంతరం వారిని గుర్తు చేస్తునే ఉంటాయని అన్నారు. ప్రజాక్షేత్రంలో కమ్యూనిజం ఎప్పుడూ వాడిపోదని, కమ్యూనిస్టు నాయకులు నిరంతర జీవించే ఉంటారన్నారు. అనంతరం పినపాక ఎంఎల్ఎ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో ఓనమాలు నేర్చుకున్న తాను నేడు ఎంఎల్ఎ స్థాయికి చేరానని, దానికి కమ్యూనిస్టు పార్టీ ద్వారా పడ్డ మూలాలే అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఎంపిగా ఉన్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున పాటుపడ్డారని, ఆయన స్పూర్తిగా తీసుకుని నేటి తరం ముందుకు సాగాలన్నారు. వైరా ఎంఎల్ఎ రాష్రస్ నాయక్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రజల కోసం బ్రతికే వారని, వారిని చూస్తూ రాజకీయాలు నేర్చుకున్నామని, వారికి సమస్యల పరిష్కారం తప్ప పదవులతో పనిలేదన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వర రావు, రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి,నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, చంద్రా నరేంద్ర, వై ఉదయ్ భాస్కర్ తో పాటు గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంత రావు, మల్లెల రామనాధం,టిడిపి నాయకులు కనగాల రాములు, టిపిసిసి సభ్యులు నాగసీతారాములు, అల్ల మురళీ, కంచర్లచంద్ర శేఖర్,ముద్దా బిక్షంతో పాటు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యా అధికారిగా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఎం. విద్యా చందనకు అదనపు బాధ్యతలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 09,జిల్లా విద్యా అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఉత్తర్వుల ప్రకారం జిల్లా విద్యా విభాగానికి సంబంధించిన పరిపాలనా, పర్యవేక్షణా కార్యక్రమాలు, పాఠశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, ఉపాధ్యాయుల పర్యవేక్షణ వంటి అంశాలను ఆమె సమన్వయం చేయనున్నారు.

# వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక.

**అధ్యక్షులుగా ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 09,
కొత్తగూడెం ఏరియా డబల్యూపిఎస్ %ం% జిఏ 2025-26 గాను నూతన కమిటీని నియమించడం జరిగింది. ప్రధాన కమిటీ సభ్యులుగా ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా అధ్యక్షుడు జి. వి. కోటిరెడ్డి, ఎస్ఓటు జిఎం కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు జి. వెంకట మోహన్ రావు, డిజిఎం (పర్సనల్) - ముఖ్య సమన్వయకర్త జి. హరీష్, డిప్యూటీ పిఎం, జిఎం కార్యాలయం - గౌరవ కార్యదర్శి , ఎం.సి. పోస్నెట్, సహాయ క్రీడా పర్యవేక్షకుడు -ఆర్గనైజింగ్ కార్యదర్శి,బి. భీముడు, ఈపీ ఎలక్ట్రీషియన్, వీకేసిఎం, కొత్తగూడెం ఏరియా - క్రీడా సమన్వయకర్త కెప్టెన్లుగా బి. వెంకటేశ్వర్లు, ఈపీ ఫిట్టర్, జేవీఆర్సీ.%××- జనరల్ కెప్టెన్
బుర్ర రాజ్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్, జేవీఆర్సీ.×× - ఫుట్‌బాల్ కెప్టెన్ ఎస్కే. గులామ్ గౌస్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్, ఎస్ %ం% పిసి డిపార్ట్మెంట్ - హాకీ కెప్టెన్ సిహెచ్. ప్రేమ్ కుమార్, ఈపీ ఆపరేటర్, జేవీఆర్సీ.%×× -% వాలీబాల్ కెప్టెన్ ఇ. రత్న కుమార్, శాంప్లింగ్ మజ్దూర్, జేవీఆర్సీ.%×× -% బాస్కెట్‌బాల్ కెప్టెన్ సిహెచ్. సంగ రావు, ఎస్ఎంసిఓపీ, పర్సనల్ డిపార్ట్మెంట్ (డిప్యూటేషన్) - క్రికెట్ కెప్టెన్ ఎ. మహేష్, వెల్డర్, ఏరియా వర్క్ షాప్ - కబడ్డీ కెప్టెన్ ఆర్. భారని, అసిస్టెంట్ చైన్‌మాన్, కిస్తారం ఓసీ - బాల్ బ్యాడ్మింటన్ కెప్టెన్ ఎం. రామకృష్ణ, అసిస్టెంట్ చైన్‌మాన్, జేవీఆర్సీ.%×× -% బాడీ బిల్డింగ్ కెప్టెన్ కె. సాయి రాకేష్, ఫిట్టర్, పివికే.5 ఇన్‌క్లైన్ -% వెయిట్ లిఫ్టింగ్ కెప్టెన్ ఎస్కే. ఖాజా పాషా, టర్నర్/మెషినిస్ట్, ఏడబ్ల్యూఎస్ - పవర్ లిఫ్టింగ్ కెప్టెన్,జె. రాంబాబు, సీనియర్ సెక్యూరిటీ గార్డ్, ఎస్, పిసి డిపార్ట్మెంట్ %-% లాన్ టెన్నిస్ కెప్టెన్ ఎల్. అజయ్, జనరల్ అసిస్టెంట్, పివికే.5 ఇన్‌క్లైన్ - టేబుల్ టెన్నిస్ కెప్టెన్ ఎన్. మల్లికార్జున్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్, ఎస్ %ం% పిసి డిపార్ట్మెంట్ %-% క్యారమ్స్ కెప్టెన్ ఎం. మధు కృష్ణ, టర్నర్/మెషినిస్ట్, ఏరియా వర్క్ షాప్ - చెస్ కెప్టెన్ కే. నాగ మోహన్, ఫోర్‌మాన్ (మెకానికల్), ఏరియా వర్క్ షాప్ (డిప్యూటేషన్) - షటిల్ బ్యాడ్మింటన్ కెప్టెన్ ఎం. శశికాంత్, ఓవర్‌మాన్ (డిహెచ్), కిస్తారం ఓసీ -సాంస్కృతిక కెప్టెన్ , కె. శ్రీనివాస్ రెడ్డి, సిఓపీ, ఆర్‌సిహెచ్‌పి - అథ్లెటిక్స్ కెప్టెన్, ఎ. శమంత్, అసిస్టెంట్ చైన్‌మాన్, జేవీఆర్సీ.%×× -% స్విమ్మింగ్ కెప్టెన్ ,కె. సౌజన్య, జూనియర్ అసిస్టెంట్, పర్సనల్ డిపార్ట్మెంట్ %-% త్రో బాల్ కెప్టెన్
ఇ. సుష్మ రాణి, జూనియర్ అసిస్టెంట్, ఎస్టేట్స్ డిపార్ట్మెంట్ - మహిళా ప్రతినిధి ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ%ొ% ఈ వార్షిక సంవత్సరం 2025-26 (క్రీడలను తేదీ. 1బుధవారం) కబడ్డీ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలతో ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ రుద్రంపూర్ నందు ఉదయం 10.00 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని ఉద్యోగులు/ క్రీడాకారులు గమనించి సకాలంలో హాజరై ఈ ప్రారంభోత్సవ వేడుకను విజయవంతం చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు.అలాగే క్రీడలకు కొత్తగూడెం ఏరియా పూర్తి సహకారం అందిస్తుందని, ప్రతి ఒక్కరికి క్రీడలు అనేవి చాలా అవసరమని, క్రీడలు శారీరక దారుఢ్యాని కి, ఆరోగ్యాన్ని పెంపొందించడానికి మానసిక ఉల్లాసాన్ని కలిగించడంలో ఎంతగానో కృషి చేస్తాయని అన్నారు. అంతే కాకుండా టీం కెప్టెన్స్ ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ యొక్క క్రీడా పోటీలలో అధిక సంఖ్యలో ఉద్యోగులను పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా చర్యలు చేపట్టాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జున రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జీ.వి.కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డివైపిఎం జి.హరీష్ (హనర్బుల్ సెక్రటరీ ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్, జనరల్ కెప్టెన్, వివిధ క్రీడల కెప్టెన్స్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది పై దాడిని తీవ్రంగా ఖండించిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 09,
ఖమ్మం జిల్లా కోర్టు సినియర్ న్యాయవాది జాహిర్ ఆలీ పై హత్యాయత్నం దాడిని తీవ్రంగా ఖండిస్తు ఐ.యల్.పి.ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం జిల్లా కోర్టు సినియర్ న్యాయవాది అయిన జాహిర్ అలీ పై ఆయన ఆఫిస్ లో కొంతమంది దుండగులు ఆయన పై భౌతిక దాడికి పాల్పడి ఆయన్ను హతమార్చే ప్రయత్నంతో దాడి చేయడాన్ని ఐ.యల్. పి.ఏ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఆయన పై భౌతిక దాడి హేయమైన చర్య గా అభివర్ణించారు. న్యాయ వాదుల రక్షణ చట్టం ను వెంటనే అమలులోకి తెవాలని కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. అలాగే దాడి చేసిన వారిపై హత్య యత్నం కింద కేసు నమోదు చేసి దుండగులను వెంటనే అరెస్టు చేయలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.యల్.పి.ఏ భాధ్యులు న్యాయ వాదులు సుంకర భానుప్రియ, ఎర్రపాటి కృష్ణ, మారపాక రమేష్, వడ్లకొండ హరి, డి. సామంత్, మహమ్మద్ సాదిక్ పాషా, ధరావత్ రాధ కృష్ణా, అంకుష్ పాష, దేవేంద్ర వర కుమార్, బేబీ షామిలి, నీలివేణి, నందిని, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లుకు ఉచిత ఇసుక అని చెపుతున్న ప్రభుత్వం

- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న
- ప్రభుత్వలిసీన్ రెజి చార్జీలు వసూలు చేయవద్దని ప్రభుత్వం చెప్పిన మాటను తుంగలో తొక్కి డబ్బులు వసూలు చేస్తున వైనం
- ఒకే రోజులో లక్షల్లో లక్షన్నలు
- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అగని అక్రమ వసూలులి
- పట్టా పాస్ బుక్కులు పేరుతోలి ట్రాక్టర్కు కి 1000 రూపాయాలు వసూలు
- చిన్నమండవ ఇసుక మాఫియాతో
- ఒక్కరోజులోనే రెండు మూడు లక్షలు ఆదాయం
- నెలకు కోట్లు సంపాదిస్తున్న చోడ బడ నాయకులు
- డిప్యూటీ సీఎం నియోజకవర్గం లోని దందా




సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి .జి పిచ్చయ్య:చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ గ్రామంలో మున్నేరు పరివాహ ప్రాంతానికి ఇసుక రవాణా చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి ఇందిరమ్మ ఇళ్లకు ప్రతి లబ్ధిదారులకు 10 ట్రక్కుల ఇసుకను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించింది... ప్రభుత్వం నిబంధన ప్రకారం ఒక ట్రక్కు ఇసుక 1600 రూపాయలతో డిడి బ్యాంకులో తాసిల్దార్ పేరుతో తీయాలి, కానీ ప్రభుత్వం లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని ఉద్దేశంతో 200 రూపాయలతోనే ఇసుక కూపన్ మంజూరు చేయడం జరిగింది.. కూలీల లోడింగ్ చార్జెస్ ట్రాక్టర్ కిరాయిను లబ్ధిదారుడే భరించాల్సి ఉంటుంది... ఇసుక ర్యాంప్ దగ్గర ఎలాంటి
సీన్ రెజి చార్జీ వసూలు చేయకూడదని ప్రభుత్వం నిర్ణయించింది... కానీ దీనికి భిన్నంగా చిన్న మండవ గ్రామంలో పట్టా పాస్ బుక్ ల పేరుతో 700 నుంచి 1000 రూపాయలు సిన్ రేజీ చార్జింలు వసూలు చేస్తున్నారు... దీనివలన ఇందిరమ్మ లబ్ధిదారులకు భారంగా మారుతుంది..మండల తాసిల్దార్ 200 నుంచి 300 కూపన్ మంజూరు చేస్తున్నారు ... దీనితో పట్టా పాస్ బుక్కు గల చోడ బడ నాయకులకు రోజుకి రెండు లక్షల నుంచి మూడు లక్షల ఆదాయం సమకూరుతుంది ... ఇటువంటి అక్రమ కార్యకలాపాలు స్వయంగా డిప్యూటీ సీఎం సొంత నియోజకవర్గంలోనే కోట్ల రూపాయలను జరుగుతూ ఉండంగా , ఈ విషయం వారికి తెలియకుండా జరుగుతుందా లేక తెలియకపోయినా ధనా బలంతో జాగ్రత్త పడుతున్నారా ఈ దందా అనేది జరగడం చర్చనీయంగామారింది ...ఈ లెక్కన చూసుకుంటే నెలకు కోటి రూపాయలు పైగా ఆదాయాన్ని ప్రవేట్ వ్యక్తుల చేతికి మారుతుంది... ప్రభుత్వ ఆదాయాన్ని దుర్యోగం చేస్తున్న పట్టా పాస్ బుక్ ల వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.. ఈ అక్రమ వసూలు వెనక అధికారుల ప్రమేయం ఉందా లేదో అని చర్చించుకుంటున్నారు...దీని వెనక పెద్ద రాజకీయ కుంభకోణం ఉన్నట్లు చిన్న మండవ గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.....ద

## కాసాని వెంకమ్మ పార్థివ దేహానికి పలువురు నివాళులు.



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి .జీ పిచ్చయ్య:మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన 95 సంవత్సరాల వృద్ధురాలు కాసాని వెంకమ్మ పార్థివ దేహానికి పలువురు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,గ్రామ పెద్దలు ఆలస్యంబసవయ్య, వంకాయలపాటి లచ్చయ్య,ఆలస్యం రవి,తోటకూరి వెంకట నరసయ్య, మండల బిజెపి అధ్యక్షులు కొండ గోపి, సామినేని అప్పారావు, బైరు శ్రీరాములు,కాసాని బాల కుమార్ గౌడ్, కాసాని బుచ్చిబాబు, బైరు వెంకటేశ్వర్లు ,కందిమల్ల రవి అనగాని ఎల్లయ్య , అనగాని మంగయ్య , వారి కుటుంబ సభ్యులు, బంధువులు, గౌడ కుటుంబ సభ్యులు,
ఆమెకు నివాళులు అర్పించారు.

## రామ్ హెచ్‌పి గ్యాస్ వినియోగధరులకి విజ్ఞప్తి.

సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి . జి పిచ్చయ్య:మి యొక్క రిజిస్టర్ మొబైల్ నంబర్ నుండీ బుకింగ్ చేసుకొని మీ ఫోన్ కి వచ్చే ఓటీపీ నంబర్ను సిలిండర్ డెలివరీ సమయం లో తప్పనిసరిగా చెప్పగలరు.ఒకవేలా మీరు అందుబాటులో లేనిచో ఓటీపీ నీ గ్యాస్ బుక్ లో రాయండి .అది చూసుకొని మా గ్యాస్ డెలివరీ బాయ్ సిలిండర్ ఇస్తాడు.
ఒకవేల మీ రిజిస్టర్ ఫోన్ నంబర్ పోయినా చో
డెలివరీ బాయ్ నీ గాని, మా ఆఫీసులో వారిని గాని సంప్రదించి మీ యొక్క కొత్త మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయించుకోగలరు.

# ఇందిరమ్మ ఇళ్లును పరిశీలించిన హౌసింగ్ ఏఈ సుప్రియ

సీకే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించిన హౌసింగ్ ఏఈ సుప్రియ.అనంతరం వారు మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో పూర్తి చేయవలసిందిగా లబ్ధిదారులకు తెలియజేసి, పలు సూచనలు,సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో.... గ్రామ కార్యదర్శి చామర్తి కృష్ణమాచారి, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, మధిర నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరువూరి వెంకటేశ్వర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యరమాల ప్రసాద్, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎస్కే సైదా,కాంగ్రెస్ నాయకులు కాశీమాల లక్ష్మణ్, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.






## జడ్పీహెచ్ఎస్ చిన్నమండవలో ఘనంగా కాళోజి 111వ జయంతి వేడుకలు

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి . జి పిచ్చయ్య:కాళోజి నారాయణ గారికి 111వ జయంతి పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ చిన్నమండవ లో తెలంగాణ భాష దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు... ముందుగా తెలంగాణ తొలి తరం పోరాట యోధులు కాళోజి చిత్రపటానికి పాఠశాల హెచ్ఎం జెట్టి రాంబాబు పూలదండ వేసి ఘనంగా వేడుకలు ప్రారంభించారు..అనంతరం పాఠశాల భాష ఉపాధ్యాయురాలు శ్రీమతి సునీల రాణి ఆధ్వర్యంలో బుర్రకథ ,తెలుగు పద్యాలు ,సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, ఫొక్స్ సాంగ్స్ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.. జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన అజాద్ ఖాన్ %ుూ% ( గణితం) సునీల రాణి %ుూ% (తెలుగు) ఉపాధ్యాయులు విద్యార్థులు శాలు తో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లారావు,నాగేశ్వరరావు, పూర్ణచందర్రావు, మంజుల , ఉషా మరియు విద్యార్థులు తల్లిదండ్రులు




పాల్గొన్నారు...

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్



సీకే న్యూస్ చింతకాని ప్రతినిధి. పిచ్చయ్య:తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు ,ఆర్థిక శాఖ మంత్రి గౌరవనీయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ను ఈరోజు మధిరలో వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు. మధిరలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్చం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మధిర ప్రెస్ క్లబ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాసరావు గౌరవ సలహాదారులు తమ్మారపు బ్రహ్మం, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి, అరుణ్ ప్రచార కార్యదర్శి అర్జున్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు ఉప కోశాధికారి శ్రీధర్ సహాయ కార్యదర్శిలు సుధీర్, వాసు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు చారుగొండ్ల నరసింహమూర్తి బాణాల శంకరాచారి, కార్యవర్గ సభ్యులు విజయ భాస్కర్, ప్రభాకర్, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సమావేశం.

**పత్తి పై దిగుమతి సుంకాం 11% కొనసాగించాలని డిమాండ్.**

సీకే న్యూస్ చింతకాని ప్రతినిధి . జి పిచ్చయ్య:చింతకాని:– మండల పరిధి లోని కొదుమూరు గ్రామంలో తెలంగాణ రైతు సంఘం సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపూడి రవి మాట్లాడుతూ పత్తి పై దిగుమతి సుంకం 11% అలాగే కొనసాగించాలని లేనియెడల మన రాష్ట్రంలో పండినటువంటి పత్తి పంట గిట్టుబాటు ధర లభించదని, అధిక వర్షాలతో పత్తి దెబ్బతిన్నదని పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని, బయట దేశాల నుంచి పత్తిని దిగుమతి చేసుకోవద్దని ఇక్కడ పండిన పంటకే గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియాను రైతులకు సకాలంలో అందించాలని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని నెలరోజులుగా రామగుండం ఎరువుల కర్మాగారం యూరియా ఉత్పత్తి ఆగిపోయిన ఎడల తిరిగి నడిపించాలని కేంద్ర ప్రభుత్వం తత్సారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పై నిందలు వేస్తూ కుంటి సాకులు చెబుతుంది అని తక్షణమే సాగుకు సరిపోయే యూరియా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షులు దొబ్బల వెంగళరావు,మాజీ సర్పంచ్ నక్కనబోయిన కృష్ణ,మాజీ ఎంపీటీసీ నారపోగు నాగార్జున, మాజీ గ్రామ శాఖకార్యదర్శులు చల్లగొండ వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, కొండలరావు మాజీఉప సర్పంచ్ లు కోటగిరి ప్రభూషణాచారి, అనుభూతి వీరబాబు ,మాజీ దేవాలయ చైర్మన్ మాజీ బోయిన రవికుమార్, ఆలయ కమిటీ మెంబర్అనుబోతు భాస్కర్,రైతు సంఘం నాయకులు సారిక వెంకటేశ్వర్లు, నారుబోగు శ్రీను, కూచిపూడి వెంకటేశ్వర్లు చలగొండ్ల సాయి, కూచిపూడిసందీప్, సారిక లింగయ్య, ఎస్.కె జానీమియా, ప్రవీణ్,రాగల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## టీ జే యూ ఆధ్వర్యంలో నిర్వహించే మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి


**టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబ**



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అనుబంధం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అమీర్ పేటలో నిర్వహిస్తున్న మీట్ ది ప్రెస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ లీగల్ అడ్వైజర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ చందర్ రావు , తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు విచ్చేస్తున్నారని కావున యాదాద్రి జిల్లాలోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టలు హాజరై మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .

## మధిర నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క






సీకే న్యూస్ చింతకాని ప్రతినిధి .జి పిచ్చయ్య:ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలో వివిధ గ్రామాల్లో రూ.352 లక్షలతో సీసీ రోడ్లు, అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకు స్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క...
ఎర్రుపాలెం గ్రామంలో రూ.45 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, పెద్దగోపవరం గ్రామంలో రూ.85 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు,
బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో రూ.40 లక్షల నిధులతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు, బనిగండ్లపాడు గ్రామంలో రూ.175 లక్షల నిధులతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.
గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పిల్లల భవిష్యత్తు కోసం అంగన్వాడీ కేంద్రం,ప్రజల రవాణా సౌకర్యం కోసం రోడ్ల నిర్మాణం, గ్రామాల అభివృద్ధి,ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది.అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం.
అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్

# ఎన్డీఏతో బంధంపై నారా లోకేష్ సంచలన కామెంట్స్



ఆంధ్రప్రదేశ్ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ-ఎన్డీఏ కూటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపరాష్ట్రపతి ఉప ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించిన తర్వాత తలెత్తిన రాజకీయ చర్చలకు ఆయన సమాధానం ఇచ్చారు. తమ కూటమి బంధం 2029 తర్వాత కూడా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ బంధం కేవలం అధికారం కోసం కాదని, దేశాభివృద్ధికి ఇచ్చిన వాగ్దానమని లోకేష్ అన్నారు.

**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై దృష్టి**

ఒక ప్రముఖ మీడియా సంస్థ నిర్వహించిన 'కాన్ క్లేవ్'లో మాట్లాడుతూ, లోకేష్ తమ కూటమి ఏర్పాటుకు గల కారణాలను వివరించారు. గత ఐదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, పరిపాలనా లోపాలు కారణంగా రాష్ట్రం వెనుకబడిందని, ఈ పరిస్థితిని సరిదిద్దడానికి కేంద్రంలో బలమైన భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం రాజధాని నిర్మాణం, మౌలిక వసతులు, పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి పెట్టిందని, దీనివల్ల రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందని ఆయన వివరించారు. తమ లక్ష్యం కేవలం రాజకీయాలు కాదని, రాష్ట్ర అభివృద్ధి మాత్రమే అని లోకేష్ స్పష్టం చేశారు.


**విద్య, భాష, నైపుణ్యాలపై లోకేష్ అభిప్రాయాలు**

జాతీయ విద్యా విధానాన్ని, మూడు భాషల విధానాన్ని లోకేష్ సమర్థించారు. మాతృభాషను నేర్చుకోవడం విద్యకు పునాది అని నొక్కి చెప్పారు. అయితే, హిందీ నేర్చుకోవడం తప్పనిసరి కాదని, కానీ నేర్చుకుంటే తప్పులేదని అన్నారు. భాష ఆధారంగా రాజకీయాలు చేయడం సరైనది కాదని, అది నిషేధించాల్సిన అంశమని పేర్కొన్నారు. అలాగే, రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు కల్పించడానికి నైపుణ్యాలు, శిక్షణ, పరిశ్రమలను అనుసంధానం చేసే ఒక "నైపుణ్య పోర్టల్"ను ప్రారంభిస్తామని లోకేష్ వెల్లడించారు. ఈ పోర్టల్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, ఇది కేవలం రాజకీయాల కోసం కాకుండా నిజమైన అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు.

ప్రైవేట్ న్యూస్ ఛానల్‌లోని కార్యక్రమంలో లోకేష్ స్పష్టంగా చెప్పారు. విద్య, ఉపాధి, మౌలిక వసతుల కల్పన, పెట్టుబడులు వంటి అన్ని అంశాల్లో రాజకీయాల కంటే ఏపీ అభివృద్ధి ముఖ్యమని. రాజకీయ తర్కాల కంటే భవిష్యత్తు దృష్టితో తమ చర్యలు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కొనసాగుతున్నాయని ఆయన వివరించారు.

లోకేష్ ప్రసంగం మొత్తం రాజకీయాల కంటే రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమనే సందేశాన్ని ఇచ్చింది. తమ కూటమి చర్యలు కేంద్ర, రాష్ట్ర స్థాయిలో భవిష్యత్తు దృష్టితోనే కొనసాగుతాయని ఆయన వివరించారు.

# భారత్ పై సెనెటర్ కామెంట్స్.. సారీ చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆదేశం



ఆస్ట్రేలియాలో సెంటర్-రైట్ లిబరల్ పార్టీకి చెందిన సెనెటర్ జసింటా ప్రైస్ భారతీయ వలసదారులపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ, సామాజిక వివాదానికి దారితీశాయి. జీవన వ్యయాలు పెరగడానికి భారత వలసదారులే కారణమని ఆమె ఆరోపణలు చేయడం, అంతేకాక లేబర్ పార్టీకి ఓటు వేసేందుకు భారత వలసదారులను అనుమతిస్తున్నారనే వ్యాఖ్యలు ఆస్ట్రేలియాలోని భారతీయ సమాజాన్ని తీవ్రంగా కలచివేశాయి. ఈ పరిణామాలపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ స్పందించారు. భారత కమ్యూనిటీని బాధపెట్టినందుకు సెనెటర్ ప్రైస్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సెనెటర్ జసింటా ప్రైస్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆస్ట్రేలియాలోని పెరుగుతున్న జీవన వ్యయాలకు ప్రధాన కారణం వలసదారులేనని ఆరోపించారు. ప్రత్యేకంగా భారతీయ వలసదారులను ఉద్దేశించి, లేబర్ పార్టీ తమకు అనుకూలంగా ఓట్లు పొందేందుకు వారిని అనుమతిస్తున్నారనే వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు దేశంలో జాతి వివక్షను పెంచేవిగా ఉన్నాయని విస్తృత విమర్శలు వెల్లువెత్తాయి.

**ప్రధాని ఆల్బనీస్ స్పందన**

ఈ వివాదంపై స్పందించిన ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్... ప్రైస్ వ్యాఖ్యలు అవాస్తవాలని స్పష్టం చేశారు. "ఆమె వ్యాఖ్యలు భారతీయ సమాజానికి చాలా బాధ కలిగించాయి, వాటికి ఆమె వెంటనే క్షమాపణ చెప్పాలి" అని ఆల్బనీస్ అన్నారు. ప్రైస్ సొంత పార్టీలోని పలువురు నాయకులు కూడా ఆమె వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

**భారత కమ్యూనిటీ ఆగ్రహం**

ఆస్ట్రేలియాలోని ఇండియన్ కమ్యూనిటీ ఈ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతీయ వలసదారులు ఆస్ట్రేలియా ఆర్థిక వ్యవస్థకు, సమాజానికి గణనీయమైన సహకారం అందిస్తున్నారని కమ్యూనిటీ నాయకులు గుర్తుచేశారు. ఈ వ్యాఖ్యలు జాతివివక్షను ప్రోత్సహించేవిగా ఉన్నాయని పేర్కొంటూ, సెనెటర్ ప్రైస్ బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**ప్రతిపక్షంలో కలకలం**

ప్రైస్ వ్యాఖ్యలు ఆమె సొంత పార్టీ, సెంటర్-రైట్ లిబరల్ పార్టీని కూడా ఇబ్బందుల్లోకి నెట్టాయి. ప్రతిపక్ష నాయకులు ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో తెలియక తలపట్టుకుంటున్నారు. కొంతమంది నాయకులు ప్రైస్ వ్యాఖ్యలను ఖండించగా మరికొందరు ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరారు. షాడో అటార్నీ-జనరల్ జూలియన్ లీసర్ స్వయంగా భారతీయ కమ్యూనిటీకి తన సహోద్యోగి తరపున క్షమాపణలు చెప్పారు.

**భారత్ స్పందన**

ఈ పరిణామాలను భారత విదేశాంగ శాఖ నిశితంగా పరిశీలిస్తోంది. ఆస్ట్రేలియా ప్రభుత్వంతో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తూ, అక్కడి భారతీయుల భద్రతకు ప్రాధాన్యతనిస్తోంది. ఆస్ట్రేలియా ప్రభుత్వ హామీల మేరకు పరిస్థితిని చల్లార్చేందుకు కృషి జరుగుతోంది. సెనెటర్ జసింటా ప్రైస్ చేసిన వ్యాఖ్యలు ఆస్ట్రేలియా రాజకీయాల్లో, సామాజికంగా తీవ్ర ప్రకంపనలు సృష్టించాయి. ఈ వివాదం వలన ఆస్ట్రేలియా-భారత్ సంబంధాలు దెబ్బతినకుండా చూసేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం మరియు ప్రతిపక్ష పార్టీలు ఇబ్బందులు పడుతున్నాయి.

# అమెరికా పతనం.. ఇతర దేశాలకు వరం



అంతర్జాతీయ పర్యాటక రంగంలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒకప్పుడు విదేశీ పర్యాటకులకు ప్రధాన గమ్యస్థానంగా ఉన్న అమెరికా ఇప్పుడు తన ఆకర్షణను కోల్పోతోంది. అదే సమయంలో కెనడా, మెక్సికో, యూరప్, ఆసియా దేశాలు రికార్డు స్థాయిలో పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఈ పరిణామం ప్రపంచ పర్యాటక ఆర్థిక వ్యవస్థలో కొత్త ధోరణులకు నాంది పలుకుతోంది.

**అమెరికాకు తగ్గిన ఆదరణ**

2019తో పోలిస్తే అమెరికా అంతర్జాతీయ పర్యాటక మార్కెట్లో తన వాటాను కోల్పోతోంది. అధిక ప్రయాణ ఖర్చులు, వీసా విధానాల్లో కఠిన నిబంధనలు, కొన్ని సందర్భాల్లో రాజకీయ వాతావరణం పర్యాటకులను అమెరికాకు దూరంగా ఉంచుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణ, తూర్పు ఆసియా పర్యాటకులు, అమెరికాకు బదులుగా ఇతర సమీప, తక్కువ ఖర్చుతో కూడిన దేశాలను ఎంచుకుంటున్నారు. ఒక సర్వే ప్రకారం దక్షిణాసియా పర్యాటకుల్లో దాదాపు సగం మంది ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లను అమెరికాకు ప్రత్యామ్నాయంగా చూస్తున్నారు.

**ఇతర దేశాలకు లాభం**

అమెరికా కోల్పోతున్న పర్యాటక ఆదాయం ఇతర దేశాలకు వరంగా మారుతోంది. ఈ మార్పుల వల్ల లాభపడుతున్న కొన్ని దేశాలున్నాయి. కెనడా: అమెరికా సరిహద్దుకు సమీపంలో ఉండటం, సులభమైన ప్రయాణ నిబంధనలు, ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతాల కారణంగా కెనడా పర్యాటక రంగం పుంజుకుంది. అమెరికా పర్యటనలను మానుకున్న పర్యాటకులు ఇప్పుడు కెనడాను ఎంచుకుంటున్నారు.

యూరప్: యూరప్ ఖండం పర్యాటక రంగంలో చురుకుదనాన్ని సాధించింది. ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, గ్రీస్ వంటి దేశాలు విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తూ తమ స్థానాన్ని మరింత బలపరుచుకుంటున్నాయి. యూరప్ లోని వివిధ దేశాల మధ్య ప్రయాణాలు సులభం కావడం కూడా దీనికి ఒక కారణం. మెక్సికో - లాటిన్ అమెరికా: అమెరికా , కెనడా పర్యాటకులు మెక్సికో, లాటిన్ అమెరికా , కరీబియన్ ప్రాంతాలపై దృష్టి పెడుతున్నారు. తక్కువ ఖర్చుతో కూడిన పర్యాటక ప్యాకేజీలు, ఆహ్లాదకరమైన వాతావరణం, సాపేక్షంగా తక్కువ వీసా ఆంక్షలు ఈ ప్రాంతాలను పర్యాటకులకు ఆకర్షణీయంగా మార్చాయి.

మధ్యప్రాచ్యం: సౌదీ అరేబియా, టర్కీ వంటి దేశాలు రికార్డు స్థాయిలో పర్యాటకులను ఆహ్వానిస్తున్నాయి. సాంస్కృతిక వారసత్వం , విలాసవంతమైన పర్యాటక ప్రాజెక్టులతో ఈ దేశాలు కొత్త పర్యాటక గమ్యస్థానాలుగా ఉద్భవిస్తున్నాయి.

**భవిష్యత్తుపై అంచనాలు**

ఈ మార్పుల పర్యాటకుల ప్రాధాన్యతలలో స్పష్టమైన మార్పును సూచిస్తున్నాయి. భవిష్యత్తులో పర్యాటకులు దగ్గరగా ఉండే, తక్కువ ఖర్చుతో కూడిన, రాజకీయంగా ఆతిథ్యపూర్వకంగా వ్యవహరించే దేశాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అమెరికా పర్యాటక మార్కెట్లో తన స్థానాన్ని తిరిగి పొందాలంటే, ప్రయాణ ఖర్చులను తగ్గించడం, వీసా విధానాలను సరళీకరించడం వంటి చర్యలు తీసుకోవడం అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ కొత్త ధోరణులు ప్రపంచ పర్యాటక ఆర్థిక వ్యవస్థలో శక్తుల సమతుల్యతను మార్చనున్నాయి.

# ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఆ ఎంపీల క్రాస్ ఓటింగ్




ఉప రాష్ట్రపతి ఎన్నికలు మంగళవారం ఢిల్లీలో హోరా హోరీగా సాగాయి. ఉదయం పది గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం అయిదు వరకూ ఎంతో ఉత్కంఠభరితంగా సాగింది. ఎన్డీయే ఇండియా కూటమి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను తీసుకున్నాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఇండియా కూటమి అభ్యర్థి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి తో తలపడ్డారు. ఇక భారత దేశ ఉప రాష్ట్రపతి ని పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది.

**తొలి వేటు వేసిన ప్రధాని :**

ఇక ఈ ఎన్నికల్లో ఓటింగ్ రహస్య బ్యాలెట్ ద్వారా జరిగింది. . ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు తమ నచ్చిన వారికి ఓటు వేయవచ్చు పార్టీ విప్ ఉండదు, ఏ విధమైన చర్యలు కూడా తీసుకునే వీలు ఉండదు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వేసే ప్రతి ఓటు విలువ ఒకే విలువను కలిగి ఉంటుంది. ప్రస్తుతం లోక్‌సభలో 542 మంది సభ్యులు మరియు రాజ్యసభలో 239 మంది సభ్యులు ఉన్నారు. ఇలా చూస్తే కనుక ఈసారి ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఓటర్ల సంఖ్య 781 గా ఉంది. దాంతో సగానికి కంటే ఒక్క ఓటు అదనంగా వచ్చిన వారినే విజేతగా ప్రకటిస్తారు. మొదటిసారిగా ఉప రాష్ట్రపతి ఎన్నిక కొత్త పార్లమెంట్ భవనంలో జరిగింది.

**తొలి ఓటు మోడీదే :**

ఇదిలా ఉంటే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తొలి ఓటుని ప్రధాని నరేంద్ర మోడీ వేశారు. ఆ వరసలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, రాజ్యసభ డిప్యూటీ చైర్ పర్సన్ హరి వంశ్ కాంగ్రెస్ నాయకులు మల్లి ఖార్జున్ ఖర్గె, రాహుల్ గాంధీ సోనియా గాంధీ ప్రియాంకా గాంధీ ఓటు వేశారు. సాయంత్రం అయిదు దాకా పోలింగ్ జరిగింది.

**ఓట్లేసింది. 768 ఎంపీలు :**

ఇదిలా ఉంటే మొత్తం లోక్ సభ రాజ్యసభలలో కలిపి చూస్తే ఎంపీల సంఖ్య 788గా ఉంది. అయితే ఏడు ఏడు స్థానాలు ఖాళీగా ఉన్నాయి, దాంతో ప్రస్తుతం ఆ సంఖ్య 781గా ఉంది. ఇందులో కూడా పోలింగ్ కి బీఆర్ఎస్ బీజేపీ, శిరోమణి అకాలీదళ్ దూరంగా ఉన్నాయి. దాంతో పాటు ఉప రాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ ముగిసేనాటికి 768 మంది సభ్యులు 788 మందికిగాను ఓటు వేసిన 768 మంది పార్లమెంట్ సభ్యులు ఓట్లేశారు అని తుది నివేదిక తెలియచేస్తోంది. మ్యాజిక్ ఫిగర్ 386 గా ఉంది. ఈ ఓట్లు ఎవరికి అయితే వస్తారో వారే కొత్త ఉప రాష్ట్రపతి అవుతారు. ఇక ఎన్డీయేకి 425 మంది సభ్యుల బలం ఉంది. వైసీపీతో పాటు ఇతర పార్టీల మద్దతు కలిపితే ఆ సంఖ్య 438కి మించే అవకాశం కనిపిస్తోంది. మరో వైపు ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 314 మంది ఎంపీల మద్దతు నికరంగా ఉంది.

**ఎన్డీయేకు క్రాస్ ఓట్లు :**

ఇదిలా ఉంటే ఇండియా కూటమికి క్రాస్ ఓట్లు వస్తాయని అంతా భావించారు అయితే చిత్రంగా ఎన్డీయేకు ఇద్దరు ఎంపీలు క్రాస్ ఓట్లు వేశారు. ఆప్ నుంచి ఒకరు, ఆర్జేడీ నుంచి మరొకరు ఈ విధంగా క్రాస్ ఓటు చేశారు. దాంతో ఎన్డీయే కూటమి అభర్ధి సీపీ రాధా కృష్ణన్ బలం మరింతగా పెరగనుంది అని అంటున్నారు.

# సోషల్ మీడియా పవర్ : నేపాల్ ప్రధాని పరార్... రాజీనామా చేసిన ఓలీ...!



కొన్నాళ్ల కిందట రాజరికంలో ఉండి.. తర్వాత మావోయిస్టుల ప్రభావం కొనసాగి.. ప్రజాస్వామ్య దేశంగా మారిన నేపాల్ లో 14 నెలల్లోనే ప్రధాని మారిపోయారు. గత ఏడాది జూలై 15 వరకు పుష్ప కమల్ దహల్ ప్రధానమంత్రిగా కొనసాగిన ఈ దేశంలో... అనంతరం అనూహ్యంగా కేపీ శర్మ ఓలి పదవిలోకి వచ్చారు. ఇప్పుడు ఈ ఓలీ కూడా పదవిని వీడి పరారయ్యే పరిస్థితిని ఎదుర్కొన్నారు.

**హిమాలయ రాజ్యం నేపాల్**

నేపాల్ అంటే హిమాలయ రాజ్యం. ప్రపంచంలో ఏకైక హిందూ దేశం. అలాంటి నేపాల్ ప్రజాస్వామ్యంలో అనేక తిప్పలు పడుతోంది. సోషల్ మీడియాపై నిషేధం విషయం ఏకంగా ప్రధానమంత్రి ఓలీ రాజీనామానే దారితీసింది. సోషల్ మీడియాపై నిషేధాన్ని నిరసిస్తూ సోమవారం నేపాల్ లో జరిగిన ఆందోళనల్లో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో హోంమంత్రి రాజీనామా చేశారు. ఇప్పుడు ప్రధాని ఓలీ కూడా అదే బాటలో వైదొలగారు.

**సైన్యం చేతుల్లోకి పాలన...**

నేపాల్ పాలనను ఆ దేశ సైన్యం తన చేతుల్లోకి తీసుకోనున్నట్లు సమాచారం. ఓలీ రాజీనామా చేసి దుబాయ్ వెళ్లిపోతారని అంటున్నారు. ఓలీతో నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ తో మాట్లాడారని.. ఇప్పుడున్న అత్యంత ఉద్రిక్త పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు, దేశం వీడి వెళ్లేందుకు ఓలీ సైన్యం సాయం కోరినట్లు తెలుస్తోంది. దీనికి సమాధానంగా ఓలీని రాజీనామా చేయాలంటూ ఆర్మీ చీఫ్ సూచించినట్లు చెబుతున్నారు. ఘర్షణల సంగతి తాము చూసుకుంటామని, మీరైతే రాజీనామా చేయాలంటూ ఆర్మీ చీఫ్ చెప్పినట్లు తెలుస్తోంది.

**ఎయిర్ పోర్ట్ బంద్....**

నేపాల్ రాజధాని ఖాట్మండూలో ఉన్న త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. దేశంలోని వీఐపీలు అందరూ ఆర్మీ బ్యారక్ లోకి వెళ్లిపోయారు. మంత్రులను వారి అధికారిక నివాసాలు ఖాళీ చేయించి వేరొక చోటకు తరలిస్తున్నారు.

## చిరంజీవి ఐడీతో.. ఎన్టీఆర్ ట్యాగ్ లైన్ తో ఏపీ యూరియాపై దుష్ప్రచారం

దేశమంతా ఇప్పుడు రైతులది ఒకటే డిమాండ్... ! మాకు యూరియా కావాలని... ఒకేసారి వినియోగం పెరగడం, ఉత్పత్తి, దిగుమతి తగినంతగా లేకపోవడంతో కొరత ఏర్పడింది. తెలుగు రాష్ట్రాల్లో కొన్ని రోజుల నుంచి రైతులు రోడ్డెక్కి మరీ నిరసనలు, ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల తెల్లవారుజామునే పడిగాపులు కాస్తున్నారు. ఇదంతా చివరకు రాష్ట్ర ప్రభుత్వాల మీద ఆగ్రహంగా మారుతోంది. అవేమో కేంద్రంలోని మోదీ సర్కారు పైన నెపం వేస్తున్నాయి. ఇదే అదనుగా ఏపీలో ఓ సోషల్ మీడియా ఖాతాలో పెట్టిన పోస్టుల గురించి ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది.

**ఇదే అదనుగా దుష్ప్రచారం...**

ఎప్పుడైతే కొంత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడతాయో..అప్పుడే వదంతులు రాజ్యమేలుతుంటాయి. వీటికి సోషల్ మీడియా తోడైతే ఇక చెప్పాల్సి పని ఉండదు. ఏపీలో ఇలాగే కొందరు వ్యక్తులు యూరియా సరఫరాపై దుష్ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఇలాంటి వాటిని నమ్మొద్దని సూచించింది.

**ఆ ఖాతా ఎవరిదో..?**

మెగాస్టార్ చిరంజీవి పాత ఫొటోతో, ఆయన పేరు మీద ఉన్న బోగస్ ఖాతాపై.. యూరియా కొరత మీద దుష్ప్రచారం చేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ పేర్కొంది. కేంద్రం నుంచి అదనపు యూరియా వస్తుండగా.. అది అట్నుంచి అటే జపాన్ కు వెళ్తోందని ట్వీట్ పెట్టినట్లు తెలిపింది. చిరంజీవి పేరిట ఉన్న ఖాతాకు ఎట్ కరణమ్ఎన్టీఆర్ అని ట్యాగ్ లైన్ ఉండడం గమనార్హం.

**ఆ ఫొటో బ్రెజిల్ ది...**

ఇక ఏపీ ప్రభుత్వం ఖండించిన ట్వీట్ లో ఉన్న ఫొటో బ్రెజిల్ దిగా పేర్కొంది. ఇలాంటి తప్పుడు ప్రచారాలపై చర్యలు తప్పవని హెచ్చరించింది. రైతులు ఈ దుష్ప్రచారాన్ని నమ్మొద్దని సూచించింది. కాగా, ఏపీ సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని ఎడిట్ చేసి ఆయన రైతులను హెచ్చరిస్తున్నట్లుగా ఉన్న వీడియో పైనా ప్రభుత్వం స్పందించింది. ఇలాంటివాటిపై చర్యలు తప్పవని తేల్చి చెప్పింది.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# ఇక బీజేపీ వంతు... జేపీ నడ్డా డైరెక్ట్ గా !

విశాఖను కూటమి నాయకులు అంతా ఒకటికి పదిసార్లు చుట్టేస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలు కూటమికి 2024 ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టాయి. ఆ విజయాన్ని ఇంకా గట్టి పరచుకోవాలని కూటమి పార్టీలు చూస్తున్నారు. ఉత్తరాంధ్రలో టీడీపీ కంచుకోటలు ఉన్నాయి. అలాగే జనసేనకు కూడా బలం ఉంది. బీజేపీకి పట్టణ ప్రాంతాలలో ఇపుడిపుడే ఆదరణ దక్కుతోంది. దాంతో టీడీపీ జనసేన బాటలోనే బీజేపీ కూడా తన ఫోకస్ మొత్తం ఇక్కడ పెడుతోంది.

**ఇంట గెలవాలని :**

ఇక ఉత్తరాంధ్ర ముఖ ద్వారంగా ఉన్న విశాఖ నుంచి కమల వికాసానికి బీజేపీ భారీ స్కెచ్ ని రూపొందించింది. ఆ పార్టీకి 2024 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి ఎంపీ సీటు దక్కింది. విశాఖ నార్త్, శ్రీకాకుళం జిల్లాలో ఎచ్చెర్ల అసెంబ్లీ సీట్లు దక్కాయి. రానున్న కాలంలో ఉత్తరాంధ్ర వ్యాప్తంగా తన బలాన్ని మరింతగా విస్తరించేందుకు బీజేపీ చూస్తోంది. అందుకే విశాఖకు చెందిన బీసీ నాయకుడు పీవీఎన్ మాధవ్ కి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు కట్టబెటింది. మాధవ్ సైతం ఉత్తరాంధ్ర నుంచే బీజేపీ బలోపేతానికి ప్రణాళికలు రచిస్తున్నారు. ముందు తాను ఉన్న చోటనే బీజేపీకి కొత్త బలాన్ని అందించడం ద్వారా తన అధ్యక్ష పదవికి పూర్తి న్యాయం చేయాలని చూస్తున్నారు.

**బీసీలు టార్గెట్ గా :**

ఉత్తరాంధ్ర జిల్లాలు అంటే బీసీలు అత్యధికంగా ఉంటారు. ఉమ్మడి మూడు జిల్లాలలో నూటికి ఎనభై శాతం వారే రాజకీయంగా సామాజికంగా ఆధిపత్యం చూపిస్తారు. బీసీల పార్టీగా ఉన్న టీడీపీకి ఉత్తరాంధ్ర రాజకీయంగా ఆదరించడానికి ఇది ప్రధాన కారణం. ఇక జనసేనకు సైతం ఉత్తరాంధ్రాలో ఉన్న ఒక బలమైన సామాజిక వర్గం మద్దతు లభిస్తోంది. బీజేపీ ఈ సామాజిక కోణాన్ని రాజకీయ సమీకరణలను అర్థం చేసుకుంటోంది. దాంతో ఆ దిశగానే తన కార్యాచరణకు పదును పెడుతోంది. బీసీలను లక్ష్యంగా చేసుకుంటోంది వారిని ఆకర్షించడం ద్వారా కాషాయం పార్టీకి ఉత్తరాంధ్రాలో బలమైన పునాదులు వేసుకోవాలని చూస్తోంది.


**సారధ్యం పేరుతో నడ్డా :**


ఈ నేపథ్యంలో బీసీ నేత అయిన మాధవ్ కి పార్టీ పగ్గాలు దక్కాయి. మాధవ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అయిన తరువాత సారధ్యం పేరుతో రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు శ్రీకారం చుట్టారు. రాయలసీమ జిల్లాలలోని కడప నుంచి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశాఖలో సారధ్యం కార్యక్రమాన్ని ఆయన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను ముఖ్య అతిధిగా ఆహ్వానించారు. ఆ విధంగా జేపీ నడ్డా ఈ నెల 14న విశాఖలో జరిగే సారధ్యం సభకు హాజరవుతున్నారు. ఈ సభ ద్వారా నడ్డా ఉత్తరాంధ్ర ప్రజలకు ఏ రకమైన సందేశం ఇస్తారో చూడాల్సి ఉంది. అంతే కాదు బీజేపీని బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులకు ఏ విధమైన దిశా నిర్దేశం చేస్తారో చూడాల్సి ఉంది. మొత్తానికి వరసబెట్టి చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ విశాఖ పర్యటనలు చేస్తున్నారు. ఇపుడు బీజేపీ వంతు అని అంటున్నారు. బీజేపీ కూడా తన ఫోకస్ ఇక్కడే పెడుతోంది ఏ రకమైన రాజకీయ ఫలితాలు అందుతాయో అన్న చర్చ అయితే సాగుతోంది.

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు

- క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు
- మానవ పరమైన తప్పిదాలకు చెక్
- వైద్యుల పని సులభతరం
- దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు
- రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు
- వేగంగా నూతన ఔషధాల పరిశోధన







మనిషి తన మేథస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేథ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్ధవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

**వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు**

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్ధవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

**ఔషధ పరిశోధన వేగవంతం**

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్ధవంతంగా, వేగంగా చేయగలదు.

**టెలీ హెల్త్**

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

**నిర్వహణ సులభతరం**

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

**వైద్య విద్య కొత్త పుంతలు**

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.

# రామ్ నెక్స్ట్ స్టెప్ ఏంటి..?



ఉస్తాద్ రామ్ పోతినేని డబుల్ ఇస్మార్ట్ తర్వాత త్వరలో ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాతో రాబోతున్నాడు. ఈ సినిమా విషయంలో ఫ్యాన్స్ లో ఎక్స్ పెక్టేషన్స్ బాగున్నాయి. రామ్ సరసన భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాను మహేష్ డైరెక్ట్ చేస్తున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమా నిర్మిస్తుంది. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా నవంబర్ 29న రిలీజ్ ఫిక్స్ చేశారు. రామ్ ఈ సినిమాలో డిఫరెంట్ వేరియేషన్స్ ఉన్న పాత్రల్లో కనిపిస్తాడని తెలుస్తుంది. చిత్ర యూనిట్ ఐతే రామ్ యంగ్ లుక్ తోనే ప్రమోషన్స్ చేస్తున్నారు. ఐతే సినిమాలో మరో సీరియస్ యాక్షన్ ఫేజ్ కూడా ఉంటుందని తెలుస్తుంది.

**తన ఫోకస్ అంతా ఆంధ్రా కింగ్ తాలూకా మీదే..**

రామ్ ఈ సినిమాను చాలా ప్రెస్టీజియస్ గా తీసుకున్నాడని తెలుస్తుంది. అందుకే రిలీజ్ విషయంలో కూడా పోటీ పడటం.. తొందరపడటం లాంటివి కాకుండా పర్ఫెక్ట్ సోలో డేట్ లాక్ చేసుకున్నాడు. అంటే రామ్ లెక్క ప్రకారం సినిమా బాగుంటే అది మంత్ మిడిల్ అయినా సరే చూస్తారన్నట్టు అట. ఆంధ్రా కింగ్ తాలూకాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కూడా ఉన్నారు. ఆయన సినిమాలో కూడా హీరో రోల్ లో కనిపిస్తారు. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా తర్వాత రామ్ నెక్స్ట్ ఏం చేస్తాడన్నది ఇంకా క్లారిటీ రాలేదు. ప్రస్తుతం తన ఫోకస్ అంతా ఈ సినిమా మీదే పెట్టిన రామ్ ఈ మూవీ రిలీజ్ తర్వాత నెక్స్ట్ సినిమా గురించి ఆలోచిద్దామని అనుకుంటున్నాడు. రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాతో హిట్ కొట్టి మళ్లీ తన స్టామినా ప్రూవ్ చేసుకోవాలని చూస్తున్నాడు.

**రామ్ లోని ఎనర్జీని సరిగా వాడుకుంటే..**

రామ్ లోని ఎనర్జీని సరిగా వాడుకుంటే అద్భుతాలు చేయొచ్చు. అతని స్టోరీస్ సెలక్షన్ కూడా బాగుంటుంది. కానీ ఎందుకో రామ్ ఈమధ్య మళ్లీ ట్రాక్ తప్పాడు. ఆంధ్రా కింగ్ తో రామ్ హిట్ ట్రాక్ ఎక్కితే మాత్రం నెక్స్ట్ రాబోతున్న సినిమాలకు కూడా మంచి క్రేజ్ వచ్చే ఛాన్స్ ఉంటుంది. రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాకు వివేక్ మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమా నుంచి వచ్చిన నువ్వుంటె చాలే సాంగ్ సూపర్ హిట్ అయ్యింది. రామ్, భాగ్య శ్రీ జోడీ కూడా సినిమాకు హైలెట్ అయ్యేలా ఉంది. ఆంధ్రా కింగ్ తో అదరగొడితే నెక్స్ట్ రామ్ మరింత డబుల్ ఎనర్జీతో సినిమాలు చేసే అవకాశం ఉంటుంది. రాం తో హరీష్ శంకర్ సినిమా ఉంటుందని వార్తలు వచ్చాయి. ఐతే ఉస్తాద్ భగత్ సింగ్ తర్వాతే హరీష్ శంకర్ నెక్స్ట్ ఎవరితో చేస్తాడో తెలుస్తుంది. సో రాం హరీష్ శంకర్ కాంబో సెట్ అయితే మాత్రం ఒక మంచి ఎనర్జిటిక్ సినిమా ఆడియన్స్ ముందుకు వచ్చే అవకాశం ఉంటుంది.




**ఖుషీ కపూర్ దానిని రన్‌వేపై చంపేసింది**



**ఫ్యాషన్ లాంచ్‌లో మలైకా అరోరా క్రీమ్ ఎంబెల్లిష్ డ్రెస్‌లో కనిపించింది**

## సంచలన విజయం తర్వాత మరింత శ్రద్ధగా!



'స్త్రీ-2' తో మరో భారీ సక్సెస్ ని ఖాతాలో వేసుకుంది శ్రద్దా కపూర్ . బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఏకంగా 800 కోట్ల వసూళ్లతో లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లో సరికొత్త రికార్డు నమోదు చేసింది. ఎంతో మంది స్టార్ భామలకు సాధ్యం కానిది శ్రద్దా కపూర్ సాధించి చూపించింది. 100 కోట్ల బడ్జెట్ లో అద్భుతమైన సినిమా తీసి రికార్డు నెలకొల్పడం అమర్ కౌశిక్ కి మాత్ర మే సాధ్యమైందని ప్రూవ్ చేసాడు. ఈ సినిమా అనంతరం శ్రద్దా కపూర్ రేంజ్ రెట్టింపు అయింది. ఈ చిత్రం రిలీజ్ అయి ఆగస్టుతోనే ఏడాది పూర్తయింది.

**పట్టుబట్టిన బోనీ కపూర్:**

కానీ ఇంత వరకూ శ్రద్దా కపూర్ అధికారికంగా ఒక్క కొత్త ప్రాజెక్ట్ కూడా ప్రకటించలేదు. దీంతో కథల విషయంలో కపూర్ బ్యూటీ మరింత శ్రద్దగా వ్యవహరిస్తుందని తెలుస్తోంది. కమర్శియల్ చిత్రాలకు కూడా కమిట్ అవ్వడం లేదు. లక్ష్మణ్ ఉట్టేకర్ తో %-%విట్టా%-% సినిమాకు కమిట్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. కానీ అందులో క్లారిటీ లేదు. అలాగే బోనీ కపూర్ నిర్మాణ సంస్థలోనూ ఓ సినిమాకు చర్చలు జరుపు తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ విషయంలో బోనీకపూర్ ఎలాగైనా శ్రద్దా కపూర్ ని ఒప్పిం చాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారుట.

**స్టార్ హీరోలకు నో:**

రెండు మూడు నెలలుగా బోనీ అదే పనిలో ఉన్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఈ విష యంలో శ్రద్దా కపూర్ కూడా సానుకూలంగానే స్పందించినట్లు వినిపిస్తోంది. మరి ఇందులో నిజమెంతో కపూర్ బ్యూటీ క్లారిటీ ఇస్తే గానీ తెలియదు. బాలీవుడ్ లోనే కాదు టాలీవుడ్ లో కూడా అమ్మడికి మంచి అవకాశాలే వస్తున్నాయి. కానీ శ్రద్దా కపూర్ అనాసక్తిగా ఉంది. హిందీ పరిశ్రమలో స్టార్ హీరోల ఆఫర్లను సైతం రిజెక్ట్ చేస్తుందన్నది మరో ప్రచారం.

**డాది ముగింపులోనైనా క్లారిటీ:**

'స్త్రీ-2' తో కపూర్ బ్యూటీ స్టార్ డమ్ రెట్టింపు అవ్వడంతో మళ్లీ అదే రేంజ్ హిట్ అందుకునే ప్లాన్ లో ఉన్నట్లుంది. మరి కొత్త ప్రాజెక్ట్ పై ఏడాది చివరికైనా క్లారిటీ ఇస్తుందా? ప్రెష్ గా 2026లో రివీల్ చేస్తుందా? అన్నది చూడాలి. %-%సాహో%-% చిత్రంలో అమ్మడు తెలుగు స్టార్ ప్రభాస్ సరసన ఆడిపాడిన సంగతి తెలి సిందే. ఆ సినిమా హిందీలో బాగానే ఉంది. కానీ టాలీవుడ్ లోనే వర్కౌట్ అవ్వలేదు.